వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం సాధ్యం



బైక్ ర్యాలీలో నూకతోటి రాజేష్



గ్రామస్తులతో నూకతోటి రాజేష్

- నూకతోటి రాజేష్
- ఎన్నికల ప్రచారం ప్రారంభం
- జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపు

బుచ్చినాయుడుకండ్రిగ: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యమని, సత్యవేడు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని సత్యవేడు నియోజకవర్గ సమన్వయ కర్త నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. ఆయన బుధవారం కనమనంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పదవ మైలు గ్రామం నుంచి భారీ బైక్ ర్యాలీతో కనమనంబేడు గ్రామం చేరుకుని అక్కడ వేమలమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసి, ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆయనకు నాయకులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. రాజేష్ మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకొస్తారని తెలిపారు. టీడీపీ నాయకుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులకు జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేలూరు రాకేష్, సింగిల్ విండో చైర్మన్ హరనాథ్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్‌రెడ్డి, మణినాయుడు, రవిరెడ్డి, గురునాథం, భానుప్రకాష్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం సభ్యులు అజయ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ జనార్దన్, ఎంపీటీసీ సభ్యుడు రవి, నేతలు గురవయ్య, సాయినాయుడు, కోటేశ్వరరావు, ప్రసాద్‌పాల్, జయచంద్రనాయుడు, గిరి, కిరణ్‌యాదవ్, ధర్మయ్య పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా అనసూయ

వరదయ్యపాళెం: మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా వరదయ్యపాళెం ఎంపీడీఓ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారిణి అనసూయ నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సుబ్రమణ్యంరాజు గత నెల 29న ఉద్యోగ విరమణ చేశారు. దీంతో ఖాళీగా ఉన్న ఎంపీడీఓ స్థానంలో ఏఓ అనసూయకు కలెక్టర్ ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మండలంలో సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

రేణిగుంట: నియోజకవర్గంలోని తొట్టంబేడు, రేణిగుంట, శ్రీకాళహస్తి మండలాల్లో గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఉదయం తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో గ్రామసచివాలయం, ఆర్బీకే, నూతన భవనాలను ప్రారంభిస్తారు. అలాగే పొయ్య సచివాలయ భవనాన్ని, మల్లిగుంట అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించనున్నారు. అనంతరం రేణిగుంట పట్టణంతో పాటు మండలంలోని గాజులమండ్యంలో మొత్తం 13 అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. సాయంత్రం శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారని పార్టీ శ్రేణులు తెలిపాయి.

క్లుప్తంగా

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఏపీడీ సరిత

ఏర్పేడు: ఉపాధి సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సరిత క్షేత్ర సహాయకులకు సూచించారు. బుధవారం మండల ఉపాధి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో క్షేత్ర సహాయకులు ఏడు రికార్డులను నిర్వహించాలని సూచించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులను విరివిగా కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతుల పొలాల్లో పండ్లు, పూల తోటల పెంపకం చేపట్టాలని పేర్కొన్నారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలన్నారు. ఏపీఓ దేవరి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నైవేద్యం పాత్రల వితరణ



పాత్రలను అందజేస్తున్న దాతలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి పట్టణానికి చెందిన రాజసాయి కిషోర్ 17 కేజీల (రూ.24వేల విలువ గల)ఇత్తడి గిన్నెలను వితరణగా అందజేశారు. వీటిని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. పాలకమండలి సభ్యులు కృష్ణమూర్తి, సుబ్బరామగుప్త, శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, కంఠా ఉదయ్‌కుమార్, ప్రముఖులు గోపీగౌడ్, పాలమంగళం రవి పాల్గొన్నారు.

శంకరయ్యకు నివాళి



శంకరయ్య కుటుంబానికి నగదు అందజేస్తున్న మధురెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీలో గ్రేడ్–3 విశ్రాంత కార్యదర్శి అరవకొత్తూరుకు చెందిన శంకరయ్య మంగళవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ మధురెడ్డి శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.25వేలు అందజేశారు. సెల్వకుమారి, ఇమ్రాన్, సుబ్రహ్మణ్యం, శివారెడ్డి పాల్గొన్నారు.

సమాజసేవ కలిగి ఉండాలి



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న సుబ్రమణ్యం

ఏర్పేడు: విద్యార్థులు సమాజసేవ, దైవభక్తి కలిగి ఉండాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా శిక్షణ కౌన్సిలర్ సుబ్రమణ్యం అన్నారు. బుధవారం బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు శ్రీకాళహస్తి భక్తకన్నప్ప ఆలయంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. స్కౌట్ సెల్యూట్, దైవభక్తి, సమాజసేవ, యోగా అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వృద్ధులకు రక్తపరీక్షలు



రక్తపరీక్షలు చేసుకున్న వృద్ధులతో సభ్యులు

శ్రీకాళహస్తి: పట్టణంలో బుధవారం ల్యాబ్ టెక్నీషియన్ డేను పురస్కరించుకుని శ్రీకాళహస్తి పురపాలకసంఘం, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు రక్తపరీక్షలు చేశారు. నిర్వాహకులకు ఉచితంగా గ్లూకోమీటర్ అందజేశారు. వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు, యువతరం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

18న షాపింగ్ కాంప్లెక్స్ వేలం

నాగలాపురం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో 18వ తేదీ సోమవారం ఉదయం నాగలాపురం పంచాయతీ పరిధిలో గల షాపింగ్ కాంప్లెక్స్‌లోని 33 గదులు, జంతు వధశాల, వారపుసంత, ప్రైవేట్ బస్టాండ్, డైలీ మార్కెట్‌కు సంబంధించి బహిరంగ వేలంపాట నిర్వహిస్తారని సర్పంచ్ చిన్నదొరై సుధ అధ్యక్షతన తెలిపారు. పాల్గొనదలచిన వారు డిపాజిట్లు కట్టి బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

అవినీతి రహితంగా సంక్షేమ ఫలాలు



సిద్ధం కిట్లను బూత్ ఇన్‌చార్జీలకు అందజేసి సిద్ధం అంటున్న పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం బూత్ కమిటీలు, జేసీఎస్ కన్వీనర్లు, మండల నాయకులు పార్టీ కార్యాలయంలో తిరుపతి జిల్లా జేసీఎస్ ఇన్‌చార్జ్ వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు. బూత్ కమిటీ కన్వీనర్లను ఉద్దేశించి పవిత్రారెడ్డి మాట్లాడారు. ఏం చేయకుండా శ్రీకాళహస్తిలో 40వేలు మెజార్టీ వచ్చిందని నేడు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరుస్తున్నామని కాకపోతే టీడీపీ నాయకుల్లా నీరు–చెట్టు, జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ చేసుకునే అవకాశం కార్యకర్తలకు ఇవ్వలేదన్నారు. నిజాయితీగా సంపాదించుకునే మార్గాలను చూపాలన్నదే జగనన్న ధ్యేయమని అందుకే అవినీతి రహితంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరుస్తున్నారన్నారు. 30 సంవత్సరాలుగా దోపిడీ చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలతో గ్రామాల్లో పెత్తందార్లుగా ఉన్నారని అలాంటివారిని ఎదిరించి మనం ఎన్నికలకు వెళ్లాలని చిత్తశుద్ధితో పనిచేసే వారికి పదవులు లభిస్తాయన్నారు. కులం, మతం చూడకుండా ప్రధానంగా అందరికి పదవులు ఇచ్చే బాధ్యత తాము చూసుకుంటామన్నారు. నిబద్ధతతో ప్రతి ఒక్క బూత్‌కమిటీ ఇన్‌చార్జి బూత్‌లో పనిచేసేవారిని చేర్చుకుని ముందుకు వెళ్లాలని ఆమె ఆ సందర్భంగా తెలిపారు. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా గతంలోలా పనిచేసి జగనన్నను మళ్లీ గెలిపించుకుందామన్నారు. ప్రజలందరూ సంక్షేమఫలాలు పొంది ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని వారిని బూత్‌ల వద్దకు తీసుకెళ్లి ఓట్లు వేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు నేరుగా పొంది కరోనా కష్టకాలంలో జగనన్న, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సేవలు అందుకున్నారని కష్టకాలంలో అండగా ఉన్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం సిద్ధం కిట్లను ఆమె అందేశారు. కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, భక్తవత్సవం, కోవి చంద్రయ్యనాయుడు, మండల నాయకులు, బూత్‌కమిటీ ఇన్‌చార్జీలు, సభ్యులు పాల్గొన్నారు.

సీఏఏపై అభిప్రాయం చెప్పాలి

శ్రీకాళహస్తి: బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ సీఏఏపై తమ అభిప్రాయం చెప్పాలని వైఎస్సార్‌సీపీ నేత తిరకాల మల్లికార్జున్‌గౌడ్ ప్రశ్నించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేస్తామంటున్న టీడీపీ, జనసేన కేంద్రంలోని బీజేపీ మేనిఫెస్టోతో ఏకీభవిస్తున్నారా అన్ని ప్రశ్నించారు. ప్రత్యేకహోదా, విశాఖ రైల్వేజోన్, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, విభజన హామీలపై ఎన్‌డీఏ, బీజేపీ నిర్ణయం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ, బీజేపీ పొత్తు పెట్టుకోవడంతో ముస్లింల మద్దతు 95శాతానికి పెరిగిందన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: మండలంలోని సరస్వతికండ్రిగలో మృతుని కుటుంబానికి బుధవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఆర్థికసాయం చేశారు. సరస్వతికండ్రిగ గ్రామానికి చెందిన మనోహర్‌రెడ్డి(60) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచన మేరకు గున్నేరి కిషోర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. పార్టీ నేతలు మైరావణ, చెంగల్‌రాయులు, రాజ్‌కుమార్, రాజేంద్రన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ



కిట్లను అందజేస్తున్న శివయ్య

ఏర్పేడు: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య అన్నారు. బుధవారం ఏర్పేడు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లు, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ భారతి పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియపై అవగాహన



శిక్షణ ఇస్తున్న అధికారులు

సత్యవేడు: ఈవీఎంల నిర్వహణతో పాటు పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సత్యవేడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.పి.నరసింహులు(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏపీఐఐసీ తిరుపతి) అన్నారు. బుధవారం సత్యవేడు పాలిటెక్నిక్ కళాశాలలో సెక్టోరియల్ అధికారులు, బీఎల్‌ఓలకు ఈవీఎంలపై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి శిక్షణ శిబిరాన్ని రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. ఈసందర్భంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ ఈవీఎం పనితీరును వివరించారు. ఈఅంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. శిక్షకులుగా కె.మునిమోహన్, ఎస్ ఈశ్వరయ్య, జి.బాలకృష్ణ, ఎం.మొహిద్దీన్, ఎం.మునిసుబ్రమణ్యం వి.చినబాబు విధులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్‌ఓ కే. రామాంజనేయులు, తహసీల్దార్లు మహ్మద్‌అలీ, ఉదయభారతి రవిశంకర్, హుసేన్‌సాహెబ్, శ్రీరాములునాయక్, నరసింహులు, ఎంపీడీఓ ఎన్. చంద్రశేఖర్, ఎంఈఓ కె. రవి, డీటీ రవిచంద్ర పాల్గొన్నారు.

సిపాయి భరోసా అందజేత



సిపాయి భరోసా అందజేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి: మండలంలోని వేడాం పెద్దమిట్టకండ్రిగలో నివాసం ఉంటున్న గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ, రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం బుధవారం అక్కడికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. వారికి 42 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. రత్నంరెడ్డి, బాలాజీ ప్రసాద్‌రెడ్డి, పెరుమాల్‌రెడ్డి, కిట్టుమేస్త్రీ, శివకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణులకు ఆరోగ్యం




పౌష్టికాహారాన్ని వివరిస్తున్న శ్రీదేవి

నాగలాపురం: బీరకుప్పం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు బుధవారం నిర్వహించారు. గర్భిణుల్లో రక్తహీనతను నియంత్రించేందుకు పౌష్టికాహారం ఎంతో తోడ్పడుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. వివిధ రకాల పౌష్టికాహారాలను ప్రదర్శనలో పెట్టారు. ఎంపీటీసీ సభ్యుడు జాయిస్ ధానవేలు, ఎంఎల్‌హెచ్‌పీ వనజకుమారి, ఏఎన్‌ఎం కళ, ఆషా వర్కర్ సుధ పాల్గొన్నారు,

ఘనంగా మహిళా దినోత్సవం



శ్రీకాళహస్తి: పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా సాధికారత విభాగ అధ్యక్షురాలు శైల, కల్చరల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులకు రంగోలి, డిజైన్ల వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ దీనదయాల్, అధ్యాపకులు మాలతి గాబ్రియేల్, ఉషారాణి పాల్గొన్నారు.





గరుడుడిపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి

టీటీడీ అనుబంధంగా శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం స్వామివారికి గరుడసేవ నిర్వహించారు. ఉదయం అలంకార మండపంలో సర్వాలంకారభూషితులైన స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం భక్తులకు కనువిందు చేసింది. రాత్రి గరుడు వాహనంపై ఆసీనుడైన స్వామివారు భక్తులకు అభయప్రధానం చేశారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించారు. - తొట్టంబేడు (శ్రీకాళహస్తి)

మంచి ఫలితాలతో ఉజ్వల భవిష్యత్



సరస్వతి పూజలో టెన్త్ విద్యార్థులు

సత్యవేడు: పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ కె.రవి అన్నారు. బుధవారం జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు పొందవచ్చని సూచించారు. అంతకు ముందు విద్యార్థులు సరస్వతీ పూజ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీడీఓ ఎన్. చంద్రశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు దండపాణి పాల్గొన్నారు.



భక్తి ప్రవచనం చేస్తున్న మేడసాని మోహన్





మిమిక్రీ చేస్తున్న భవిరి రవి, హాస్యావధానం చేస్తున్న హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ



అరవింద్ నృత్యకేళి బృందం భరతనాట్య ప్రదర్శన

మైమరపించిన మేడసాని భక్తిప్రవచనం

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కళావేదిక ధూర్జటి కళాప్రాంగణంలో బుధవారం శతసహస్రావధాని మేడసాని మోహన్ చేసిన శ్రీకాళహస్తి వైభవం భక్తి ప్రవచనం భక్తులను మైమరపించింది. హైదరాబాద్‌కు చెందిన హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ హాస్యావధాన కార్యక్రమం, విజయవాడకు చెందిన భవిరి రవి మిమిక్రీ ఆకట్టుకున్నాయి. శ్రీకాళహస్తి అరవింద్ నృత్యకేళి బృందం చేసిన భరతనాట్య ప్రదర్శన రసరమ్యంగా సాగింది.